## సూరయె అహ్‌జాబ్ మదనీ రుకూ-9, ఆయతె(- 73.

బిస్మిల్లా హిఱ్ఱహ్మానిఱ్ఱహీమ్.

1. యా-అయ్యు-హన్-నబి-య్యుత్-తఖిల్లాహ-వలా-తు-త్రీ-ఇల్-కాఫిరీన-వల్-మునా-ఫి-ఖీన-ఇన్నల్లాహకాన-అలీమన్-హకీమా. 2. వత్-తబిత్-మా-యూ-హా-ఇలైక-మిర్-రబ్బిక-ఇన్నల్లాహ-కాన-బిమా-తత్-మలూన-ఖబీరా. 3. వత-వక్కల్-అలల్లాహి-వకఫా-బిల్లాహి-వకీలా. 4. మా-జఅలల్లాహు-లి-రజులిమ్-మిన్-ఖల్-బైని-ఫీజాఫిహీ-వమా-జఅల-అజ్-వాజకుముల్-లా ఈ-తుజా-హిరూన-మిన్‌హున్న-ఉమ్మహాతికుమ్-వమా-జఅల-అద్ ఇ-యాఅకుమ్-అబ్-నాఅకుమ్-జాలికుమ్-ఖౌలుకుమ్-బి-అఫ్-వాహికుమ్-వల్లాహు-యఖూలుల్-హఖ్-ఖ-వహువ-యహ్-దిస్-సబీల్. 5. ఉద్-ఊ-హుమ్-లి-ఆబా-ఇహిమ్-హువఅఖ్-సతు-ఇన్‌దల్లాహి-ఫఇల్-లమ్-తత్-లమూ-ఆబా-అహుమ్-ఫ-ఇఖ్-వానుకుమ్-ఫిద్-దీని-వ-మవా-లీకుమ్-వలైస-అలైకుమ్-జునా-హున్-ఫీమా-అఖ్-తా-తుమ్-బిహీ-వలాకిమ్-మా-తతమ్మ-దత్-ఖులూబుకుమ్-వకానల్లాహు-గఫూ-రర్-రహీమా. 6. అన్-నబియ్యు-ఔలా-బిల్-మూమినీన-మిన్-అన్-ఫుసిహిమ్-వఅజ్‌వాజుహూ-ఉమ్మ-హాతు హుమ్-వ ఉలుల్-అర్-హామి-బత్-జుహుమ్-ఔలా-బి-బత్-జిన్-ఫీ-కితా-బిల్లాహి-మినల్-మూమినీన-వల్-ముహా-జిరీన-ఇల్లా-అన్-తఫ్-అలూ-ఇలా-ఔలియా-ఇకుమ్-మత్-రూ-ఫన్-కాన-జాలిక-ఫిల్-కితాబి-ముస్తూరా.

اتل مآ اوحي ٢١ ٤١٩ الاحزاب ٣٣

سورة الاحزاب مدنية

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

يٰٓاَيُّهَا النَّبِيُّ اتَّقِ اللّٰهَ وَلَا تُطِعِ الْكٰفِرِيْنَ وَالْمُنٰفِقِيْنَ ۭ اِنَّ
اللّٰهَ كَانَ عَلِيْمًا حَكِيْمًا ۙ وَّاتَّبِعْ مَا يُوْحٰٓى اِلَيْكَ مِنْ رَّبِّكَ ۭ
اِنَّ اللّٰهَ كَانَ بِمَا تَعْمَلُوْنَ خَبِيْرًا ۙ وَّتَوَكَّلْ عَلَى اللّٰهِ ۭ وَكَفٰى بِاللّٰهِ
وَكِيْلًا ۝ مَا جَعَلَ اللّٰهُ لِرَجُلٍ مِّنْ قَلْبَيْنِ فِيْ جَوْفِهٖ ۚ وَمَا جَعَلَ
اَزْوَاجَكُمُ الّٰٓـِٔيْ تُظٰهِرُوْنَ مِنْهُنَّ اُمَّهٰتِكُمْ ۚ وَمَا جَعَلَ اَدْعِيَاۗءَكُمْ
اَبْنَاۗءَكُمْ ۭ ذٰلِكُمْ قَوْلُكُمْ بِاَفْوَاهِكُمْ ۭ وَاللّٰهُ يَقُوْلُ الْحَقَّ وَهُوَ
يَهْدِي السَّبِيْلَ ۝ اُدْعُوْهُمْ لِاٰبَاۗىِٕهِمْ هُوَ اَقْسَطُ عِنْدَ اللّٰهِ ۚ
فَاِنْ لَّمْ تَعْلَمُوْٓا اٰبَاۗءَهُمْ فَاِخْوَانُكُمْ فِي الدِّيْنِ وَمَوَالِيْكُمْ ۭ وَ
لَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ فِيْمَآ اَخْطَاْتُمْ بِهٖ ۙ وَلٰكِنْ مَّا تَعَمَّدَتْ قُلُوْبُكُمْ ۭ
وَكَانَ اللّٰهُ غَفُوْرًا رَّحِيْمًا ۝ اَلنَّبِيُّ اَوْلٰى بِالْمُؤْمِنِيْنَ مِنْ
اَنْفُسِهِمْ وَاَزْوَاجُهٗٓ اُمَّهٰتُهُمْ ۭ وَاُولُوا الْاَرْحَامِ بَعْضُهُمْ اَوْلٰى
بِبَعْضٍ فِيْ كِتٰبِ اللّٰهِ مِنَ الْمُؤْمِنِيْنَ وَالْمُهٰجِرِيْنَ اِلَّآ اَنْ
تَفْعَلُوْٓا اِلٰٓى اَوْلِيٰۗىِٕكُمْ مَّعْرُوْفًا ۭ كَانَ ذٰلِكَ فِي الْكِتٰبِ مَسْطُوْرًا ۝

منزل ٥

అమిత దయగల వాడును ప్రేమించువాడునగు అల్లాః పేర

సూరయె అహ్‌జాబ్ 33, మదనీ 73 వాక్యములు

1. ఓ ప్రవక్త! దేవునికి భయపడుము. అవిశ్వాసుల యొక్కయు వంచకుల యొక్కయు మాటవినకుము. నిశ్చయముగా దేవుఁడు సర్వము తెలిసినవాఁడును, వివేచనాపరుఁడును. 2. నీ ప్రభువు నుండి నీ యొద్దకు వచ్చు సందేశమును అనుసరింపుము. మీరందఱు చేయు కర్మలన్నియు దేవునికి బాగుగాఁదెలియును. 3. మఱి నీవు దేవునిపై నాధారపడియుండుము. మఱి కార్యము సిద్ధించుటకు దేవుఁడే చాలును. 4. దేవుఁడు ఏ మనుజుని లోపలను రెండు హృదయముల నుంచలేదు. మఱి మీరు మీ భార్యలను తల్లులు అని పలికినంతనే దేవుఁడు వారిని మీకు తల్లులుగాఁజేయలేదు. మరి మీ దత్తకుమారులను మీకు (సొంత) పుత్రులుగా జేయలేదు. ఇది మీరు మీ నోటితో పలుకు మాటలు మాత్రమే. మఱి దేవుఁడు సత్యము పలుకును. మఱి ఆతఁడే సన్మార్గము చూపును. 5. దత్త కుమారులను వారి తండ్రుల సంబంధముతో పిలువుఁడు. ఇదియే దేవుని యొద్ద చాల న్యాయమైనది. మఱి వారి తండ్రులను మీ రెఱుంగనిచో వారు మీ మతసహోదరులును, మఱి మీ స్నేహితులును, మఱి మీరు పొరపాటు పడిన దాని విషయము మీకు పాపము లేదు. కాని హృదయ పూర్వకము గాఁజేసిన దానిలోనున్నది. మఱి దేవుఁడు క్షమించువాఁడును దయాళువును. 6. ప్రవక్తకు ముసల్మానులతో వారి యాత్మల కంటె నెక్కువ సంబంధము గలదు. మఱి ఆతని భార్యలు ముసల్మానులకు తల్లులు. మఱియు దేవుని గ్రంథములో బంధువులు, ఇతర ముసల్మానుల కంటెను ముహాజిర్ల కంటెను. ఎక్కువగా పరస్పర సంబంధము గల వారలుగా నున్నారు. కాని మీరు మీ స్నేహితులకు మేలుచేయఁగోరినచో చేయవచ్చును. ఇది గ్రంథములో వ్రాయబడియున్నది.

7. వ ఇజ్-అఖజ్నా-మినన్-నబియ్యీన-మీసా-ఖహుమ్-వ-మిన్‌క-వమిన్-నూహిన్-వఇబ్రాహీమ-వ-మూసా-వ ఈసబ్ని-మర్యమ-వఅఖజ్నా-మిన్-హుమ్-మీసాఖన్-గలీజా. 8. లి-యస్-అలస్-సాదిఖీన-అన్-సిద్‌ఖిహిమ్-వ-అ-అద్ద-లిల్-కాఫిరీన-అజాబన్-అలీమా. 9. యా-అయ్యు-హల్-లజీన-ఆమనుజ్-కురూ-నిఅ్-మతల్లాహి-అలైకుమ్-ఇజ్-జాఅత్‌కుమ్-జునూదున్-ఫఅర్‌సల్నా-అలైహిమ్-రీహన్-వ-జునూదల్-లమ్-తరౌహా-వకానల్లాహు-బిమా-తఅ్-మలూన-బసీరా. 10. ఇజ్-జాఊకుమ్-మిన్-ఫౌఖి-కుమ్-వమిన్-అస్-ఫల-మిన్‌కుమ్-వఇజ్-జాగతిల్ అబ్-సారు-వ-బల-గలతిల్-ఖులూ-బుల్-హనా-జిర-వ-తజున్నూన-బిల్లాహి జ్-జునూనా. 11. హునాలి కబ్-తులియల్-మూమినూన-వ-జుల్-జిలూ-జిల్-జాలన్-షదీదా. 12. వ ఇజ్-యఖూలుల్-మునాఫిఖూన వల్లజీన-ఫీ-ఖులూ-బిహిమ్-మరజుమ్-మా-వఅద-నల్లాహు వ-రసూలుహూ-ఇల్లా-గురూరా. 13. వ ఇజ్-ఖాలత్-తా ఇ-ఫతుమ్-మిన్-హుమ్-యా-అహ్‌ల-యస్‌రిబ-లా-ముఖామ-లకుమ్-ఫర్‌జిఊ-వ-యస్-తాజిను-ఫరీఖుమ్-మిన్-హుమున్-నబియ్య యఖూలూన-ఇన్న-బుయూతనాఔరతున్-వమా-హియ-బిఔరతిన్-ఇన్-యురీదూన-ఇల్లాఫిరారా. 14. వలౌ-దుఖి-లత్-అలైహిమ్-మిన్-అఖ్-తారిహా-సుమ్మ-సు ఇలుల్-ఫిత్-నత-లఆతౌహా-వమా-తలబ్బసూ-బిహా-ఇల్లా-యసీరా. 15. వలఖద్-కానూ-ఆ-హదుల్లాహ-మిన్-ఖబ్‌లు-లా-యువల్లూనల్-అద్-బార-వకాన-అహ్‌దుల్లాహి-మస్ ఊలా.

اتل مآ اوحی ۲۱ ۴۲۰ الاحزاب ۳۳

وَإِذْ أَخَذْنَا مِنَ النَّبِيِّينَ مِيثَاقَهُمْ وَمِنكَ وَمِن نُّوحٍ وَإِبْرَاهِيمَ
وَمُوسَىٰ وَعِيسَى ابْنِ مَرْيَمَ ۖ وَأَخَذْنَا مِنْهُم مِّيثَاقًا غَلِيظًا ﴿٧﴾
لِّيَسْأَلَ الصَّادِقِينَ عَن صِدْقِهِمْ ۚ وَأَعَدَّ لِلْكَافِرِينَ عَذَابًا أَلِيمًا ﴿٨﴾
يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اذْكُرُوا نِعْمَةَ اللَّهِ عَلَيْكُمْ إِذْ جَاءَتْكُمْ جُنُودٌ
فَأَرْسَلْنَا عَلَيْهِمْ رِيحًا وَجُنُودًا لَّمْ تَرَوْهَا ۚ وَكَانَ اللَّهُ بِمَا تَعْمَلُونَ
بَصِيرًا ﴿٩﴾ إِذْ جَاءُوكُم مِّن فَوْقِكُمْ وَمِنْ أَسْفَلَ مِنكُمْ وَإِذْ
زَاغَتِ الْأَبْصَارُ وَبَلَغَتِ الْقُلُوبُ الْحَنَاجِرَ وَتَظُنُّونَ بِاللَّهِ
الظُّنُونَا ﴿١٠﴾ هُنَالِكَ ابْتُلِيَ الْمُؤْمِنُونَ وَزُلْزِلُوا زِلْزَالًا شَدِيدًا ﴿١١﴾
وَإِذْ يَقُولُ الْمُنَافِقُونَ وَالَّذِينَ فِي قُلُوبِهِم مَّرَضٌ مَّا وَعَدَنَا
اللَّهُ وَرَسُولُهُ إِلَّا غُرُورًا ﴿١٢﴾ وَإِذْ قَالَت طَّائِفَةٌ مِّنْهُمْ يَا أَهْلَ
يَثْرِبَ لَا مُقَامَ لَكُمْ فَارْجِعُوا ۚ وَيَسْتَأْذِنُ فَرِيقٌ مِّنْهُمُ النَّبِيَّ
يَقُولُونَ إِنَّ بُيُوتَنَا عَوْرَةٌ وَمَا هِيَ بِعَوْرَةٍ ۖ إِن يُرِيدُونَ إِلَّا
فِرَارًا ﴿١٣﴾ وَلَوْ دُخِلَتْ عَلَيْهِم مِّنْ أَقْطَارِهَا ثُمَّ سُئِلُوا الْفِتْنَةَ
لَآتَوْهَا وَمَا تَلَبَّثُوا بِهَا إِلَّا يَسِيرًا ﴿١٤﴾ وَلَقَدْ كَانُوا عَاهَدُوا اللَّهَ
مِن قَبْلُ لَا يُوَلُّونَ الْأَدْبَارَ ۚ وَكَانَ عَهْدُ اللَّهِ مَسْئُولًا ﴿١٥﴾

منزل ۵

7. మఱియు మేము ప్రవక్తలతోను నీతోను నూహుతోను ఇబ్రాహీముతోను మర్యము కుమారుఁడగు ఈసాతోను వాగ్దానము పుచ్చుకొంటిమి. మఱి వారితో స్థిరమైన వాగ్దానము తీసికొంటిమి. 8. సత్యవంతులతో వారి సత్యమును గూర్చి ప్రశ్నించుటకుఁగాను దేవుఁడు అట్లు చేసెను. మఱి దేవుఁడు అవిశ్వాసుల కొఱకు దుఃఖకరమైన బాధను సిద్ధపఱచి యున్నాఁడు. 9. ఓ ముసల్మానులారా! సైన్యములు మీపై దండెత్తి వచ్చినపుడు మీపైఁగలిగిన దేవుని అనుగ్రహమును జ్ఞప్తిచేయుఁడు. పిదప మేము వారిపై తుఫాను గాలిని, మీకు కనఁబడని సైన్యములను పంపితిమి. మఱి దేవుఁడు మీరు చేయు దానిని చూచుచున్నాడు. 10. అపుడు వారు పైతట్టు నుండియును క్రింది తట్టు నుండియు మీపై దండెత్తి వచ్చిరి. మఱియు అపుడు కన్నులు తిరిగి పోసాగెను. మఱి గుండెలు గొంతు వఱకు రాసాగెను. మఱి మీరు దేవుని విషయము పలు విధములుగా యూహలు చేయుచుంటిరి. 11. ఆ సమయమందు విశ్వాసులు పరీక్షింపఁబడిరి. మఱి చాల కఠినముగా కంపింపఁబడిరి. (విదిలింపబడిరి) 12. మఱియు అపుడు వంచకులును ఎవరి హృదయములలో రోగముండెనో వారును దేవుఁడును ఆతని ప్రవక్తయును మాతో చేసియుండిన వాగ్దానము మోసము మాత్రమే అని పలుకసాగిరి. 13. మఱియు అపుడు వారిలో కొందఱు జనులు "ఓ యస్‌రిబు వారలార! మీరు నిలుచుట యుక్తముగాదు. కావున మీరు (ఇండ్లకు) తిరిగి పొండు" అని పలుకసాగిరి. మఱియు వారిలో కొందఱు ప్రజలు ప్రవక్తతో సెలవునడుగుచు మా యిండ్లు బద్రముగా లేవు అని పలుకుచుండిరి. మఱి అవి బద్రముగా లేకయుండలేదు. వారు పాఱిపోవలెననియే కోరుచుండిరి. 14. మఱియు మదీనాలో దాని నలుప్రక్కల నుండి ఎవరైన వచ్చి దూరినచోమరల వారు జగడమునకుఁగాను పిలువఁబడినచో దానిని సమ్మతింతురు. అందుకొంతసేపు మాత్రము నిలుతురు. 15. మఱి వారు దీనికి ముందు తాము వీఁపిచ్చి మరలిపోము అని దేవునితో వాగ్దానము చేసియున్నారు. మఱి దేవునితోఁ జేయఁబడిన వాగ్దానమును గూర్చి ప్రశ్న చేయఁబడును.

16. ఖుల్-లన్-యన్-ఫతే-కుముల్-ఫిరా-రు-ఇన్-ఫరర్-తుమ్-మినల్-మౌతి-అవిల్-ఖేత్‌లి-వఇజల్-లా-తుమత్తఊన-ఇల్లా-ఖలీలా. 17. ఖుల్-మన్-జెల్లజీ-యత్-సేముకుమ్-మినల్లాహి-ఇన్-అరాద-బికుమ్-సూఅన్-ఔ-అరాద-బికుమ్-రహ్-మతన్-వలా-యజిదూన-లహుమ్-మిన్-దూనిల్లాహి-వలియ్యన్-వలా-నసీరా. 18. ఖద్-యతే-లముల్లాహుల్-ముతవ్విఖీన-మిన్‌కుమ్-వల్-ఖాఇలీన-లి-ఇఖ్-వానిహిమ్-హలుమ్మ-ఇలైనా-వలా-యాతూనల్-బాస-ఇల్లాహ-ఖలీలా. 19. అషిహ్హతన్-తలై-కుమ్-ఫఇజా-జాఅల్-ఖౌఫు-రఐత-హుమ్-యన్-జురూన-ఇలైక-తదూరుఅత్-యునుహుమ్-కల్లజీ-యుగ్‌షా-తలైహి-మినల్-మౌతి-ఫఇజా-జెహబల్-ఖౌఫు-సలఖూకుమ్-బి-అల్‌సినతిన్-హిదా దిన్-అషిహ్-హేతన్-తలల్-ఖైరి ఉలా-ఇక-లమ్-యుఅ్మి నూ-ఫఅహ్-బతల్లాహు-అతే-మాలహుమ్-వకాన-జాలిక-తలల్లాహి-యసీరా. 20. యహ్-సబూ-నల్-అహ్-జాబ-లమ్-యజ్‌హబూ-వఇన్-యాతిల్-అహ్-జాబు-యవద్దూ-లౌ-అన్నహుమ్-బాదూన-ఫిల్-అత్-రాబియస్-అలూన-తన్-అంబా-ఇకుమ్ వలౌకానూ ఫీకుమ్-మా-ఖాతలూ-ఇల్లా-ఖలీలా. 21. లఖద్-కాన-లకుమ్-ఫీ-రసూలిల్లాహి- ఉస్వతున్-హసనతుల్-లిమన్-కాన-యర్‌జుల్లాహ-వల్-యౌమల్-ఆఖిర-వజకరల్లాహ-కసీరా. 22. వలమ్మా-రఅల్-మూమినూనల్-అహ్-జాబ-ఖాలూ-హాజా-మా-వఅదనల్లాహు-వ-రసూలుహూ-వసదఖల్లాహువరసూలుహూ-వమా-జాదహుమ్-ఇల్లా-ఈమాననవ్-తస్‌లీమా.



قُلْ لَّنْ يَّنْفَعَكُمُ الْفِرَارُ اِنْ فَرَرْتُمْ مِّنَ الْمَوْتِ اَوِ الْقَتْلِ وَاِذًا
لَّا تُمَتَّعُوْنَ اِلَّا قَلِيْلًا ۝١٦ قُلْ مَنْ ذَا الَّذِيْ يَعْصِمُكُمْ مِّنَ اللّٰهِ اِنْ
اَرَادَ بِكُمْ سُوْٓءًا اَوْ اَرَادَ بِكُمْ رَحْمَةً ۭ وَلَا يَجِدُوْنَ لَهُمْ مِّنْ دُوْنِ
اللّٰهِ وَلِيًّا وَّلَا نَصِيْرًا ۝١٧ قَدْ يَعْلَمُ اللّٰهُ الْمُعَوِّقِيْنَ مِنْكُمْ وَالْقَاۗىِٕلِيْنَ
لِاِخْوَانِهِمْ هَلُمَّ اِلَيْنَا ۚ وَلَا يَاْتُوْنَ الْبَاْسَ اِلَّا قَلِيْلًا ۝١٨ اَشِحَّةً
عَلَيْكُمْ ښ فَاِذَا جَاۗءَ الْخَوْفُ رَاَيْتَهُمْ يَنْظُرُوْنَ اِلَيْكَ تَدُوْرُ
اَعْيُنُهُمْ كَالَّذِيْ يُغْشٰى عَلَيْهِ مِنَ الْمَوْتِ ۚ فَاِذَا ذَهَبَ الْخَوْفُ
سَلَقُوْكُمْ بِاَلْسِنَةٍ حِدَادٍ اَشِحَّةً عَلَي الْخَيْرِ ۭ اُولٰۗىِٕكَ لَمْ يُؤْمِنُوْا
فَاَحْبَطَ اللّٰهُ اَعْمَالَهُمْ ۭ وَكَانَ ذٰلِكَ عَلَي اللّٰهِ يَسِيْرًا ۝١٩ يَحْسَبُوْنَ
الْاَحْزَابَ لَمْ يَذْهَبُوْا ۚ وَاِنْ يَّاْتِ الْاَحْزَابُ يَوَدُّوْا لَوْ اَنَّهُمْ
بَادُوْنَ فِي الْاَعْرَابِ يَسْاَلُوْنَ عَنْ اَنْۢبَاۗىِٕكُمْ ۭ وَلَوْ كَانُوْا فِيْكُمْ مَّا
قٰتَلُوْٓا اِلَّا قَلِيْلًا ۝٢٠ لَقَدْ كَانَ لَكُمْ فِيْ رَسُوْلِ اللّٰهِ اُسْوَةٌ حَسَنَةٌ
لِّمَنْ كَانَ يَرْجُوا اللّٰهَ وَالْيَوْمَ الْاٰخِرَ وَذَكَرَ اللّٰهَ كَثِيْرًا ۝٢١ وَلَمَّا رَاَ
الْمُؤْمِنُوْنَ الْاَحْزَابَ ۙ قَالُوْا ھٰذَا مَا وَعَدَنَا اللّٰهُ وَرَسُوْلُهٗ وَ
صَدَقَ اللّٰهُ وَرَسُوْلُهٗ ۡ وَمَا زَادَهُمْ اِلَّآ اِيْمَانًا وَّتَسْلِيْمًا ۝٢٢



16. "మీరు చావునకును వధనకును (భయపడి) పాఱిపోవుదురేని మీకు పాఱిపోవుట వలన లాభము గలుగదు. అపుడు కూడ మీరు కొన్నాళ్లు మాత్రమే సౌఖ్యములు పొందఁగలరు" అని ఓ ప్రవక్త! పలుకుము. 17. దేవుఁడు మీకుఁ గీడు చేయఁదలచినచో లేక మీకు దయచేయ కోరినచో ఎవఁడు మిమ్ము దేవుని నుండి రక్షింపగలఁడు? మఱి వారు దేవుని వదలి యితరులెవరిని తమకు పోషకులుగా గాని సహాయులుగాఁగాని పొందఁజాలరు." అని ఓ ప్రవక్త! పలుకుము. 18. మీలో నెవరు (ఇతరులను) ఆటంకపఱచుచున్నారో వారిని మఱి తమ సహోదరులతో మీరు మా యొద్దకు రండు అని పలుకుచున్నారో వారిని దేవుఁడు బాగుగ నెఱుంగును. మరి వారు మీ విషయము లోభము వహించి కొంతసేపు మాత్రము యుద్ధమునకు వత్తురు. 19. కావున భయము గలిగినచో ఎవ్వఁడు చావు వలన సొమ్మసిల్లిపోవునో వానివలె వారి కన్నులు తిరిగిపోయి వారు నిన్ను చూచుచుండుట నీవు కనుఁగొందువు. మరల భయము తొలఁగిపోయినచో అపుడు ధనమును ఆసించుచు మీపై నాలుకలు చాచి నిందింతురు. వారు విశ్వాసము వహించినవారు కారు. కావున దేవుఁడు వారి కర్మలను వృథా చేసి వేసెను. మఱియిది దేవునికి సులువైనది. 20. సైన్యములు తిరిగిపోలేదని వారు తలంచుచున్నారు. మఱి ఆ సైన్యములు తిరిగి వచ్చినచో వారు "మేము బయట పల్లెటూర్లలో నుండి మీ వృత్తాంతములు తెలిసికొనుచుండిన బాగుండెడిది" అని కోరుదురు. మఱి వారు మీలో నున్నను కొద్దిగా మాత్రము యుద్ధమాడుదురు. 21. మీలో నెవరు దేవుని యందును తుది దినమునందున ఆశ కలిగి యున్నారో మఱి దేవునిని చాల స్మరించుచున్నారో వారికి ప్రవక్తయందు మంచి మార్గదర్శకము (నమూనా) గలదు. 22. మఱియు ముసల్మానులు, సైన్యములను చూచినపుడు "ఇది మాకు దేవుఁడును ఆతని ప్రవక్తయును చేసియున్న వాగ్దానమున్నది. మఱి దేవుఁడును ఆతని ప్రవక్తయును సత్యము పలికిరి" అని పలుకసాగిరి. మఱియు దాని వలన వారికి విశ్వాసమును విధేయతయును మఱింత హెచ్చాయెను.

23. మినల్-మూమినీన-రిజాలున్-సేదఖూ-మా-ఆ-
హదుల్లాహ-అలైహి-ఫ-మిన్-హుమ్-మన్-ఖజా-నహ్-
బహూ-వమిన్-హుమ్-మన్-యన్-తజిరు-వమా-బద్దలూ-
తబ్-దీలా. 24. లి-యజ్-జీ-యల్లాహుస్-సాదిఖీన-బి-
సిద్-ఖిహిమ్-వయు-అజ్-జిబల్-మునాఫిఖీన-ఇన్-షాఅ-
ఔ-యతూబ-అలైహిమ్-ఇన్నల్లాహ-కాన-గఫూరర్-రహీమా.
25. వ-రద్దల్లాహుల్-లజీన-కఫరూ-బిగైజి-హిమ్-లమ్-
యనాలూ-ఖైరా. వ-కఫల్లాహుల్-మూమినీ-నల్-ఖితాల-
వకానల్లాహు-ఖవియ్యన్-అజీజా. 26. వ-అన్-జలల్-
లజీన-జాహరూ-హుమ్-మిన్-అహ్‌లిల్-కితాబి-మిన్-
సేయా-సీహిమ్-వఖజెఫ-ఫీఖులూ-బిహి-ముర్-రుఅ్‌బ-
ఫరీఖన్-తఖ్-తులూన-వ-తాసిరూన-ఫరీఖా. 27. వ-ఔ-
రసకుమ్-అర్-జహుమ్-వ-దియా-రహుమ్-వ-అమ్-
వాలహుమ్-వ-అర్-జల్-లమ్-తతఊహా-వకానల్లాహు-
అలా-కుల్లి-షై ఇన్-ఖదీరా. 28. యా-అయ్యు-హన్-
నబియ్యు-ఖుల్-లి-అజ్-వాజిక-ఇన్-కున్-తున్న-తురిద్-
నల్-హేయా-తద్దున్యా-వ-జీనతహా-ఫ-తఆలైన-ఉమతి
అ-కున్నవఉసర్రిహ్-కున్న-సరాహన్-జమీలా. 29. వ-ఇన్-
కున్-తున్న-తురిద్-నల్లాహ-వరసూలహూ-వద్-దారల్-
ఆఖిరత-ఫ-ఇన్నల్లాహ-అఅద్ద-లిల్-ముహ్-సినాతి-మిన్-
కున్న-అజ్రన్-అజీమా. 30. యా-నిసా-అన్-నబియ్యి-
మన్-యాతి-మిన్-కున్న-బి-ఫాహిషతిమ్-ముబయ్యి-
నతిన్-యుజాఅఫ్-లహల్-అజాబు-జిఅ్‌-ఫైని-వకాన-
జాలిక-అలల్లాహి-యసీరా.

اتل مآ اوحي ٢١ ٤٢٢ الاحزاب ٣٣

مِنَ الْمُؤْمِنِينَ رِجَالٌ صَدَقُوا مَا عَاهَدُوا اللّٰهَ عَلَيْهِ فَمِنْهُمْ
مَّنْ قَضٰى نَحْبَهٗ وَمِنْهُمْ مَّنْ يَّنْتَظِرُ وَمَا بَدَّلُوْا تَبْدِيْلًا ﴿٢٣﴾ لِّيَجْزِيَ
اللّٰهُ الصّٰدِقِيْنَ بِصِدْقِهِمْ وَيُعَذِّبَ الْمُنٰفِقِيْنَ اِنْ شَآءَ اَوْ
يَتُوْبَ عَلَيْهِمْ اِنَّ اللّٰهَ كَانَ غَفُوْرًا رَّحِيْمًا ﴿٢٤﴾ وَرَدَّ اللّٰهُ الَّذِيْنَ
كَفَرُوْا بِغَيْظِهِمْ لَمْ يَنَالُوْا خَيْرًا وَكَفَى اللّٰهُ الْمُؤْمِنِيْنَ الْقِتَالَ
وَكَانَ اللّٰهُ قَوِيًّا عَزِيْزًا ﴿٢٥﴾ وَاَنْزَلَ الَّذِيْنَ ظَاهَرُوْهُمْ مِّنْ اَهْلِ
الْكِتٰبِ مِنْ صَيَاصِيْهِمْ وَقَذَفَ فِيْ قُلُوْبِهِمُ الرُّعْبَ فَرِيْقًا
تَقْتُلُوْنَ وَتَاْسِرُوْنَ فَرِيْقًا ﴿٢٦﴾ وَاَوْرَثَكُمْ اَرْضَهُمْ وَدِيَارَهُمْ وَ
اَمْوَالَهُمْ وَاَرْضًا لَّمْ تَطَـُٔوْهَا وَكَانَ اللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرًا ﴿٢٧﴾ ع
يٰۤاَيُّهَا النَّبِيُّ قُلْ لِّاَزْوَاجِكَ اِنْ كُنْتُنَّ تُرِدْنَ الْحَيٰوةَ الدُّنْيَا
وَزِيْنَتَهَا فَتَعَالَيْنَ اُمَتِّعْكُنَّ وَاُسَرِّحْكُنَّ سَرَاحًا جَمِيْلًا ﴿٢٨﴾
وَاِنْ كُنْتُنَّ تُرِدْنَ اللّٰهَ وَرَسُوْلَهٗ وَالدَّارَ الْاٰخِرَةَ فَاِنَّ
اللّٰهَ اَعَدَّ لِلْمُحْسِنٰتِ مِنْكُنَّ اَجْرًا عَظِيْمًا ﴿٢٩﴾ يٰنِسَآءَ
النَّبِيِّ مَنْ يَّاْتِ مِنْكُنَّ بِفَاحِشَةٍ مُّبَيِّنَةٍ يُّضٰعَفْ
لَهَا الْعَذَابُ ضِعْفَيْنِ وَكَانَ ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرًا ﴿٣٠﴾

منزل ٥

23. ముసల్మానులలోని పెక్కుమంది పురుషులు తాము దేవునితో చేసిన వాగ్దానమును సత్యపఱచిరి. ఆ పిదప వారిలో కొందఱు తమ శపథము(కరారు)ను పూర్తి చేసివేసిరి. మఱియు వారిలో కొందఱు వేచుకొనియున్నారు. మఱివారు కొంచెమైనను తారుమారు చేయలేదు. 24. దేవుఁడు సత్యవంతులకు వారి సత్యమునకు ఫలితమునొసంగుటకు మఱియు తానుకోరినచో వంచకులను శిక్షించుటకును లేదా వారికి క్షమాపణ కోరుబుద్ధి నొసంగుటకును ఇట్లు చేసెను. నిశ్చయముగా దేవుడు క్షమించువాఁడును దయాళువును. 25. మఱియు దేవుఁడు అవిశ్వాసులను వారి కోపముతోనే వారి కేమియు మేలు లభింపకుండ మరలించెను. యుద్ధములో ముసల్మానుల భారము దేవుఁడే వహించెను. మఱి దేవుఁడు చాల బలిష్ఠుఁడును సర్వశక్తుఁడును. 26. అవిశ్వాసులకు తోడుపడిన గ్రంథము గలవారిని వారి కోటల నుండి దేవుఁడు దింపెను. మఱి వారి హృదయములలో మిమ్ముఁగూర్చి భయము వేసెను. మీరు వధింపసాగిరి. మఱి కొందఱిని ఖైదీగా పట్టుకొంటిరి. 27. మఱియు ఆతఁడు వారి భూమికిని వారి యిండ్లకును వారి సొత్తులకును మిమ్ము స్వామిగాఁ జేసెను. మఱి మీరు మీ పాదములు పెట్టని భూమికిని కూడ మీకు స్వామిగాఁ జేసెను. మఱి దేవుఁడు సర్వము చేయు శక్తి గలవాఁడు. 28. ఓ ప్రవక్త! నీవు నీ భార్యలతో "మీరు ఇహలోక జీవితమును దాని అలంకారమును కోరుచున్న యెడల రండు. మీకు కొంత లాభము కలిగింతును. మఱియు మంచితనముగా మిమ్ము వదలిపెట్టుదును. 29. మఱియు మీరు దేవునిని ఆతని ప్రవక్తను పరలోకమును కోరుచున్న యెడల దేవుఁడు మీలో సత్కార్యములు చేయువారికిఁగాని గొప్ప ఫలితము సిద్ధపఱచియున్నాఁడు" అని పలుకుము. 30. ఓ ప్రవక్త భార్యలారా! మీలో ఏ స్త్రీయైనను స్పష్టమైన సిగ్గుమాలిన పనిచేసినచో యామెకు రెండింతలు శిక్ష విధింపఁబడును. మఱియు నిది దేవునికి చాల సులువైనది.

31. వ-మన్-యఖ్-నుత్-మిన్-కున్న-లిల్లాహి-వ-
రసూలిహీ-వతత్-మల్-సాలిహన్-నూతిహా-అజ్రహా-
మర్రతైని-వఅత్-తద్నా-లహా-రిజ్-ఖన్-కరీమా. 32.
యానిసా-అన్-నబియ్యి-లస్తున్న-క-అహ-దిమ్-మినన్-
నిసాఇ-ఇనిత్-తఖైతున్న-ఫలా-తఖ్-జత్న-బిల్-ఖౌలి-ఫ-
యత్-మతల్-లజీ-ఫీ-ఖల్-బిహీ-మరజున్-వ-ఖుల్న-
ఖౌలమ్-మత్-రూఫా. 33. వ-ఖర్న-ఫీ-బుయూ-తికున్న-
వలా-తబర్రజ్న-తబర్రు-జల్-జాహి-లియ్యా-తిల్-ఊలా-
వ-అఖిమ్-నస్సలాత-వ-ఆతీనజ్-జకాత-వ-అతిత్-
నల్లాహ-వ-రసూలహూ-ఇన్నమా-యురీ-దుల్లాహు-లి-
యుజ్-హిబ-తన్-కుముర్-రిజ్స-అహ-లల్-బైతి-వ-
యుతహ్-హిరకుమ్-తత్హీరా. 34. వజ్-కుర్-న-మా-
యుత్లా-ఫీ-బుయూతి-కున్న-మిన్-ఆయా-తిల్లాహి-వల్-
హిక్-మతి-ఇన్నల్లాహ-కాన-లతీఫన్-ఖబీరా. 35. ఇన్నల్-
ముస్లిమీన-వల్-ముస్లి-మాతి-వల్-మూమినీన-వల్-
మూమినాతి-వల్-ఖానితీన-వల్-ఖాని-తాతి-వస్-సాది-
ఖీన-వస్-సాదిఖాతి-వస్-సాబి-రీన-వస్-సాబిరాతి-
వల్ఖాషి-ఈన వల్-ఖాషి-ఆతి-వల్-ముతసద్దిఖీన-
వల్ముత-సద్దిఖాతి-వస్-సా ఇమీన-వస్-సా ఇమాతి-వల్-
హాఫిజీన-ఫురూజహుమ్-వల్-హాఫిజాతి-వజ్-జాకిరీ-
నల్లాహ-కసీరన్-వజ్-జాకిరాతి-అఅద్-దల్లాహు-లహుమ్-
మగ్-ఫిరతన్-వ-అజ్రన్-అజీమా.



وَمَنْ يَّقْنُتْ مِنْكُنَّ لِلّٰهِ وَرَسُوْلِهٖ وَتَعْمَلْ صَالِحًا
نُّؤْتِهَآ اَجْرَهَا مَرَّتَيْنِ ۙ وَاَعْتَدْنَا لَهَا رِزْقًا كَرِيْمًا ﴿٣١﴾ يٰنِسَآءَ
النَّبِيِّ لَسْتُنَّ كَاَحَدٍ مِّنَ النِّسَآءِ اِنِ اتَّقَيْتُنَّ فَلَا تَخْضَعْنَ
بِالْقَوْلِ فَيَطْمَعَ الَّذِيْ فِيْ قَلْبِهٖ مَرَضٌ وَّقُلْنَ قَوْلًا مَّعْرُوْفًا ﴿٣٢﴾
وَقَرْنَ فِيْ بُيُوْتِكُنَّ وَلَا تَبَرَّجْنَ تَبَرُّجَ الْجَاهِلِيَّةِ الْاُوْلٰى
وَاَقِمْنَ الصَّلٰوةَ وَاٰتِيْنَ الزَّكٰوةَ وَاَطِعْنَ اللّٰهَ وَرَسُوْلَهٗ
اِنَّمَا يُرِيْدُ اللّٰهُ لِيُذْهِبَ عَنْكُمُ الرِّجْسَ اَهْلَ الْبَيْتِ
وَيُطَهِّرَكُمْ تَطْهِيْرًا ﴿٣٣﴾ وَاذْكُرْنَ مَا يُتْلٰى فِيْ بُيُوْتِكُنَّ
مِنْ اٰيٰتِ اللّٰهِ وَالْحِكْمَةِ ۭ اِنَّ اللّٰهَ كَانَ لَطِيْفًا خَبِيْرًا ﴿٣٤﴾
اِنَّ الْمُسْلِمِيْنَ وَالْمُسْلِمٰتِ وَالْمُؤْمِنِيْنَ وَالْمُؤْمِنٰتِ
وَالْقٰنِتِيْنَ وَالْقٰنِتٰتِ وَالصّٰدِقِيْنَ وَالصّٰدِقٰتِ وَالصّٰبِرِيْنَ
وَالصّٰبِرٰتِ وَالْخٰشِعِيْنَ وَالْخٰشِعٰتِ وَالْمُتَصَدِّقِيْنَ وَ
الْمُتَصَدِّقٰتِ وَالصَّآئِمِيْنَ وَالصّٰٓئِمٰتِ وَالْحٰفِظِيْنَ
فُرُوْجَهُمْ وَالْحٰفِظٰتِ وَالذّٰكِرِيْنَ اللّٰهَ كَثِيْرًا وَّ
الذّٰكِرٰتِ اَعَدَّ اللّٰهُ لَهُمْ مَّغْفِرَةً وَّاَجْرًا عَظِيْمًا ﴿٣٥﴾

منزل ٥

31. మఱి మీలో ఏ స్త్రీ దేవునికిని అతని ప్రవక్తకును విధేయురాలై సత్కార్యములు చేయునో అమెకు దాని
పుణ్యము రెండింతలుగా నొసంగుదుము. మఱిఆమెకుగాను మంచియాహారము సిద్ధపరచియున్నారము. 32. ఓ
ప్రవక్త భార్యలారా!మీరు భయభక్తులుగలిగియున్న యెడల మీరు సామాన్యమైన యితర స్త్రీలవంటివారు కారు.
కావున మీరు మాటలలో మెత్తదనమువహింపకుఁడు. మఱి హృదయములో రోగము గలవాఁడు ఆశించును. మఱి
మీరు ధర్మప్రకారముగా మాటలాడుఁడు. 33. మఱియు మీరు మీ యిండ్లలోనే యుండుఁడు. మఱి పూర్వపు
మూఢకాలములో సింగారము చూపుచు తిరుగుచున్నట్లు తిరుగకుఁడు. మఱి మీరు నమాజులను స్థిరముగా
సలుపుచుండుఁడు. మరి జకాతు దానము చేయుచుండుడు. మరి దేవునికి అతని ప్రవక్తకును లోబడి యుండుడు.
ఓ ప్రవక్త యింటివారలార!దేవుఁడు మీనుండి అపవిత్రతను తొలఁగించి మిమ్ముచాల పవిత్రులుగాఁ
జేయఁగోరుచున్నాఁడు. 34. మీ యిండ్లలో పఠింపఁబడు దేవుని వాక్యములను జ్ఞాన విషయములను జ్ఞప్తిచేయుఁడు.
నిశ్చయముగా దేవుఁడు అతిసూక్ష్మములు తెలిసినవాఁడును సర్వజ్ఞుఁడును. 35. ముసల్మానుపురుషులును ముసల్మాను
స్త్రీలును విశ్వాసులగు పురుషులును విశ్వసించిన స్త్రీలును విధేయులగు పురుషులును విధేయరాండ్రగు స్త్రీలును
సత్యవంతులగు పురుషులును సత్యవంతురాండ్రగు స్త్రీలును ఓర్పుగల పురుషులును ఓర్పుగల స్త్రీలును వినయముగల
పురుషులును వినయముగల స్త్రీలును దానముచేయు పురుషులును దానముచేయు స్త్రీలును ఉపవాసముండు
పురుషులును ఉపవాసముండు స్త్రీలును తమ మానంగములను కాపాడుకొను పురుషులును కాపాడుకొను స్త్రీలును
దేవునిని చాల స్మరించు పురుషులును స్త్రీలును అగునట్టి వారలకుఁగాను దేవుఁడు క్షమాపణయును గొప్పపుణ్య
ఫలితమును సిద్ధపఱచియున్నాఁడు.

36. వమా-కాన-లి-మూమినిన్-వలా-మూమినతిన్-ఇజా-
ఖజల్లాహు-వరసూలుహూ-అమ్రన్-అన్-యకూన-
లహుముల్-ఖియరతు-మిన్-అమ్-రిహిమ్-వ-మన్-
యత్-సిల్లాహ-వ-రసూలహూ-ఫఖద్-జల్ల-జలాలమ్-
ముబీనా. 37. వ ఇజ్-తఖూలు లిల్ల-జీ-అన్-తమల్లాహు-
అలైహి-వఅన్-అమ్‌త-అలైహి-అమ్సిక్-అలైక-జౌజక-
వత్-తఖిల్లాహ-వ-తుఖ్ఫీ-ఫీ-నఫ్-సిక-మల్లా-హు
ముబ్‌దీహి-వ-తక్-షన్నాస-వల్లాహు-అహ్ఖ్ఖు-అన్-తఖ్-
షాహు-ఫలమ్మా-ఖజా-జైదుమ్-మిన్‌హా-వతేరన్-జవ్వజ్‌నా-
కహా-లికైలా-యకూన-అలల్-మూమినీన-హేరజున్-ఫీ-
అజ్-వాజి-అద్-ఇయా-ఇహిమ్-ఇజా-ఖజౌ-మిన్-హున్న-
వతేరన్-వకాన-అమ్రుల్లాహి-మఫ్వూలా. 38. మాకాన-
అలన్న-బియ్యి-మిన్-హేరజిన్-ఫీమా-ఫరజల్లాహు-లహూ-
సున్నతల్లాహి-ఫిల్లజీన-ఖలౌ-మిన్-ఖబ్‌లు-వకాన-అమ్-
రుల్లాహి-ఖదరమ్-మఖ్-దూరా. 39. అల్లజీన-యుబల్లి-
గూన-రిసా-లాతిల్లాహి-వయఖ్-షౌనహూ-వలా-యఖ్-
షౌన-అహ-ధన్-ఇల్-లల్లాహ-వ-కఫా-బిల్లాహి-హసీబా.
40. మాకాన-ముహమ్మదున్-అబా-అహదిమ్-మిర్-
రిజాలికుమ్-వలాకిన్-రసూ-లల్లాహి-వఖా-తమన్-
నబియ్యీన-వకా-నల్లాహు-బికుల్లి-షైఇన్-అలీమా. 41.
యా-అయ్యు-హల్లజీన-ఆమనుజ్-కురుల్లాహ-జిక్-రన్-
కసీరా. 42. వసబ్బిహూ-హు-బుక్-రతన్-వ-అసీలా. 43.
హు-వల్లజీ-యుసల్లీ-అలైకుమ్-వ-మలా-ఇకతుహూ-లి-
యుఖ్-రిజకుమ్-మిన జ్ -జులుమాతి-ఇలన్-నూరి-
వకాన-బిల్-మూమినీన-రహీమా.

ومن يقنت ٢٢ ٤٢٤ الاحزاب ٣٣

وَمَا كَانَ لِمُؤْمِنٍ وَّلَا مُؤْمِنَةٍ اِذَا قَضَى اللّٰهُ وَرَسُوْلُهٗٓ اَمْرًا اَنْ
يَّكُوْنَ لَهُمُ الْخِيَرَةُ مِنْ اَمْرِهِمْ ؕ وَمَنْ يَّعْصِ اللّٰهَ وَرَسُوْلَهٗ فَقَدْ
ضَلَّ ضَلٰلًا مُّبِيْنًا ۝٣٦ وَاِذْ تَقُوْلُ لِلَّذِيْٓ اَنْعَمَ اللّٰهُ عَلَيْهِ وَاَنْعَمْتَ
عَلَيْهِ اَمْسِكْ عَلَيْكَ زَوْجَكَ وَاتَّقِ اللّٰهَ وَتُخْفِيْ فِيْ نَفْسِكَ
مَا اللّٰهُ مُبْدِيْهِ وَتَخْشَى النَّاسَ ۚ وَاللّٰهُ اَحَقُّ اَنْ تَخْشٰىهُ ؕ فَلَمَّا
قَضٰى زَيْدٌ مِّنْهَا وَطَرًا زَوَّجْنٰكَهَا لِكَيْ لَا يَكُوْنَ عَلَى الْمُؤْمِنِيْنَ
حَرَجٌ فِيْٓ اَزْوَاجِ اَدْعِيَآئِهِمْ اِذَا قَضَوْا مِنْهُنَّ وَطَرًا ؕ وَكَانَ اَمْرُ
اللّٰهِ مَفْعُوْلًا ۝٣٧ مَا كَانَ عَلَى النَّبِيِّ مِنْ حَرَجٍ فِيْمَا فَرَضَ اللّٰهُ لَهٗ ؕ
سُنَّةَ اللّٰهِ فِي الَّذِيْنَ خَلَوْا مِنْ قَبْلُ ؕ وَكَانَ اَمْرُ اللّٰهِ قَدَرًا مَّقْدُوْرَا ۝٣٨
الَّذِيْنَ يُبَلِّغُوْنَ رِسٰلٰتِ اللّٰهِ وَيَخْشَوْنَهٗ وَلَا يَخْشَوْنَ اَحَدًا اِلَّا
اللّٰهَ ؕ وَكَفٰى بِاللّٰهِ حَسِيْبًا ۝٣٩ مَا كَانَ مُحَمَّدٌ اَبَآ اَحَدٍ مِّنْ رِّجَالِكُمْ
وَلٰكِنْ رَّسُوْلَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ ؕ وَكَانَ اللّٰهُ بِكُلِّ شَيْءٍ
عَلِيْمًا ۝٤٠ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اذْكُرُوا اللّٰهَ ذِكْرًا كَثِيْرًا ۝٤١ وَّ
سَبِّحُوْهُ بُكْرَةً وَّاَصِيْلًا ۝٤٢ هُوَ الَّذِيْ يُصَلِّيْ عَلَيْكُمْ وَمَلٰٓئِكَتُهٗ
لِيُخْرِجَكُمْ مِّنَ الظُّلُمٰتِ اِلَى النُّوْرِ ؕ وَكَانَ بِالْمُؤْمِنِيْنَ رَحِيْمًا ۝٤٣

منزل ٥

36. మఱియు దేవుఁడును అతని ప్రవక్తయును ఒక పనిని విధించినపుడు విశ్వసించిన పురుషునకుఁగాని స్త్రీకిఁగాని వారిపనియందు అధికారముండనేరదు. మఱెవఁడు దేవునికిని అతని ప్రవక్తకును విధేయుఁడుకాఁడో వాడు స్పష్టమైన దుర్మార్గములో పడెను. 37. మఱియు దేవుఁడును నీవును అనుగ్రహించిన వానితో "నీవు నీభార్యను నీ యొద్దనే యుంచుకొనుము. మఱి దేవునికి భయపడుము" అని పలుకుచుంటివి. మఱి దేవుఁడు బయలుపెట్ట వలెననియున్న విషయమును నీవు నీ మనస్సులో దాఁచి పెట్టుచుంటివి. మఱినీవు జనులకు భయపడుచుంటివి. మఱి నీవు భయపడుటకు చాల తగినవాఁడు దేవుఁడే. మరల దత్తకుమారులు తమ భార్యలఁగూర్చి కార్యముపూర్తిగాఁజేసికొన్నపుడు ముసల్మానులకు తమ దత్తపుత్రుల భార్యలను పెండ్లాడు విషయములో దోషము లేకుండుటకుఁగాను జైదు తనభార్య విషయముకార్యము పూర్తిచేసికొన్నపుడు మేము నీ పెండ్లి ఆమెతో చేసితిమి. మఱి ఈ దేవునియాజ్ఞ అయియుండునదియే. 38. దేవుఁడు ప్రవక్తకుఁగాను విధించిన దానిలో ప్రవక్తకు నేలాటి నిందలేదు. పూర్వము గడచిన వారినిఁగూర్చి ఎట్లు దేవుని పద్ధతి యుండెనో అటులే ఈతని విషయము కూడ నున్నది. మఱి దేవునియాజ్ఞ నియమింపఁబడి యేయుండును. 39. ఈ ప్రవక్తలందఱు దేవుని సందేశములను ప్రజలకు నందఁజేయుచుండిరి. మఱి అతనికే భయపడుచుండిరి. మఱి వారు దేవునికిఁదప్ప నితరులకెవరికిని భయపడకుండిరి. మఱి దేవుఁడే లెక్కతీసికొనుటకు చాలును. 40. ముహమ్మద్ మీలోని పురుషులకు నెవ్వనికిని తండ్రికాఁడు. కాని అతఁడు దేవుని ప్రవక్త. మఱియు అతఁడు అందఱు ప్రవక్తలకు ముద్ర. మఱి దేవుఁడు సర్వమును దెలిసినవాడు.41. "ఓ విశ్వాసులారా! మీరు చాల యెక్కువగా దేవునిని స్మరింపుఁడు. 42. మఱియు మీరు ఉదయమునందును; సాయంకాలమునందును అతని పవిత్రతను కొనియాడుఁడు. 43. అతఁడు మిమ్ము అంధకారములనుండి తీసి వెలుతురులోనికి తెచ్చుటకుఁగాను అతఁడును అతని దూతలును మీపై దయ నుంచుచున్నారు. మఱిదేవుఁడు విశ్వాసులయెడ దయగలవాఁడు.

44. తహియ్యా-తుహుమ్-యౌమ-యల్-ఖౌనహూ-
సలామున్-వ-అతేద్ద-లహుమ్-అజ్రన్-కరీమా. 45. యా-
అయ్యు-హన్-నబియ్యు-ఇన్నా-అర్-సల్నాక-షాహిదన్-వ-
ముబష్-షిరన్-వ-నజీరా. 46. వ-దాఇ-యన్-ఇలల్లాహి-
బి-ఇజ్-నిహీ-వ-సిరాజమ్-మునీరా. 47. వ-బష్-షిరిల్-
మూమినీన-బి-అన్న-లహుమ్-మినల్లాహి-ఫజ్లన్-కబీరా
48. వలా-తుతే-ఇల్-కాఫిరీన-వల్-మునాఫిఖీన-వ-దతే-
అజా-హుమ్-వ-తవక్కల్-అలల్లాహి-వకఫా-బిల్లాహి-
వకీలా. 49. యా-అయ్యు-హల్లజీన-ఆమనూ-ఇజా-నకహ్-
తుముల్-మూమినాతి-సుమ్మ-తల్లఖ్-తుమూహున్న-మిన్-
ఖబ్లి-అన్-తమస్సూహున్న-ఫమా-లకుమ్-అలైహిన్న-
మిన్-ఇద్దతిన్-తతే-తద్దూనహా-ఫ-మత్తి ఊ-హున్న-వ-
సర్రిహూ-హున్న-సరాహన్-జమీలా. 50. యా-
అయ్యుహన్-నబియ్యు-ఇన్నా-అహ్-లల్నా-లక-అజ్-
వాజ-కల్లాతీ-ఆతైత-ఉజూ-రహున్న-వమా-మలకత్-
యమీనుక-మిమ్మా-అఫా-అల్లాహు-అలైక-వ-బనాతి-
అమ్మిక-వ-బనాతి-అమ్మాతిక-వ-బనాతి-ఖాలిక-వబనాతి-
ఖాలాతి-కల్లాతీ-హాజర్న-మఅక-వమ్-రఅ-తమ్-
మూమినతన్-ఇన్-వహబత్-నఫ్సహా-లిన్-నబియ్యి-ఇన్-
అరాదన్-నబియ్యు-అన్-యస్-తన్-కిహహా-ఖాలి-సతల్-
లక-మిన్-దూనిల్-మూమినీన-ఖద్-అలిమ్నా-మా-
ఫరజ్నా-అలైహిమ్-ఫీ-అజ్-వాజి-హిమ్-వమా-మలకత్-
ఐమా-నుహుమ్-లి-కైలా-యకూన-అలైక-హరజున్-
వకానల్లాహు-గపూరర్-రహీమా.



تَحِيَّتُهُمْ يَوْمَ يَلْقَوْنَهٗ سَلٰمٌ ۚ وَاَعَدَّ لَهُمْ اَجْرًا كَرِيْمًا ۝٤٤ يٰاَيُّهَا
النَّبِيُّ اِنَّآ اَرْسَلْنٰكَ شَاهِدًا وَّمُبَشِّرًا وَّنَذِيْرًا ۝٤٥ وَّدَاعِيًا اِلَى
اللّٰهِ بِاِذْنِهٖ وَسِرَاجًا مُّنِيْرًا ۝٤٦ وَبَشِّرِ الْمُؤْمِنِيْنَ بِاَنَّ لَهُمْ مِّنَ
اللّٰهِ فَضْلًا كَبِيْرًا ۝٤٧ وَلَا تُطِعِ الْكٰفِرِيْنَ وَالْمُنٰفِقِيْنَ وَدَعْ اَذٰىهُمْ
وَتَوَكَّلْ عَلَى اللّٰهِ ۭ وَكَفٰى بِاللّٰهِ وَكِيْلًا ۝٤٨ يٰاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اِذَا
نَكَحْتُمُ الْمُؤْمِنٰتِ ثُمَّ طَلَّقْتُمُوْهُنَّ مِنْ قَبْلِ اَنْ تَمَسُّوْهُنَّ
فَمَا لَكُمْ عَلَيْهِنَّ مِنْ عِدَّةٍ تَعْتَدُّوْنَهَا ۚ فَمَتِّعُوْهُنَّ
وَسَرِّحُوْهُنَّ سَرَاحًا جَمِيْلًا ۝٤٩ يٰاَيُّهَا النَّبِيُّ اِنَّآ اَحْلَلْنَا
لَكَ اَزْوَاجَكَ الّٰتِيْٓ اٰتَيْتَ اُجُوْرَهُنَّ وَمَا مَلَكَتْ يَمِيْنُكَ
مِمَّآ اَفَاۗءَ اللّٰهُ عَلَيْكَ وَبَنٰتِ عَمِّكَ وَبَنٰتِ عَمّٰتِكَ وَبَنٰتِ
خَالِكَ وَبَنٰتِ خٰلٰتِكَ الّٰتِيْ هَاجَرْنَ مَعَكَ ۡ وَامْرَاَةً
مُّؤْمِنَةً اِنْ وَّهَبَتْ نَفْسَهَا لِلنَّبِيِّ اِنْ اَرَادَ النَّبِيُّ اَنْ
يَّسْتَنْكِحَهَا ۤ خَالِصَةً لَّكَ مِنْ دُوْنِ الْمُؤْمِنِيْنَ ۭ قَدْ عَلِمْنَا
مَا فَرَضْنَا عَلَيْهِمْ فِيْٓ اَزْوَاجِهِمْ وَمَا مَلَكَتْ اَيْمَانُهُمْ
لِكَيْلَا يَكُوْنَ عَلَيْكَ حَرَجٌ ۭ وَكَانَ اللّٰهُ غَفُوْرًا رَّحِيْمًا ۝٥٠



44. వారు ఆతనితో కలియు దినమునందు మీకు "సలామ్" అని వారికి ఆశీర్వాదము లభించును. మరి దేవుడు వారి కొరకు గౌరవమైన పుణ్య ఫలితము సిద్ధపరచియున్నాడు. 45. ఓ ప్రవక్త! మేము నిన్ను సాక్షిగాను సంతోషవార్తవినిపించువానిగాను భయపెట్టువానిగాను, 46. దేవుని యాజ్ఞచే ఆతనివైపునకు పిలుచువానిగాను ప్రకాశించు దీపముగాను జేసిపంపినాము. 47. మఱియు ముసల్మానులకు దేవుని చాల గొప్ప అనుగ్రహముగలదు అని వారికి సంతోషవార్తనిమ్ము. 48. మఱి నీవు అవిశ్వాసులయొక్కయు వంచకులయొక్కయు మాట వినకుము. మఱి వారివలన గలుగు పాపములకు లెక్కచేయకుము. మఱి దేవునిపై ఆధారపడియుండుము. మఱి దేవుడే రక్షించుటకు చాలును. 49. ఓ విశ్వాసులారా! విశ్వసించిన స్త్రీలను మీరు పెండ్లాడి మరల వారిని మీరు తాకక పూర్వమే వారికి విడాకులిచ్చినచో మీరు లెక్క చేయునట్టి గడువు వారిపై మీకు గాను విధిగా లేదు. కావున వారికి కొంత లాభము గలిగించి మంచి తనముగా వారిని సాగనంపుడు. 50. ఓ ప్రవక్తా! నీవు మహరు నొసంగియున్న నీ భార్యలను నీకు ధర్మ సమ్మతములైనవిగా జేసితిమి. మరి దేవుడు నీ కొసంగి నట్టి బానిస స్త్రీలను నీ చిన్నాయన కూతురులను నీమేనమామ కుమార్తెలను నీవెంట జన్మభూమి విడిచివచ్చిన పిన్నతల్లి (ఖాలా) యొక్క కుమార్తెలను నీకు ధర్మ సమ్మతములైనవిగా (హలాల్) చేసితిమి. మరియు నొక విశ్వసించిన స్త్రీ తన యాత్మను ప్రవక్తకు నొప్పగించినచో ప్రవక్త ఆమెను పెండ్లాడ కోరినచో అట్టి స్త్రీని పెండ్లాడుట ధర్మ సమ్మతమైనదిగా జేసితిమి. (ఓ ప్రవక్తా!) ఇది ఇతర ముసల్మానులకు గాక నీకు ప్రత్యేకముగా నున్నది. మేము ముసల్మానులకు వారి భార్యల విషయమును వారి బానిస స్త్రీల విషయమును విధించియున్న ధర్మములు మాకు దెలియును. నీకేలాటి ఇబ్బంది కలుగక యుండుటకై నీకు గాను ప్రత్యేక ధర్మము విధించితిమి. మరియు -దేవుడు క్షమించు వాడును. దయాళువును.

51. తుర్‌జీ-మన్-తషాఉ-మిన్-హున్న-వ-తూవీ-ఇలైక-మన్-తషాఉ-వ-మనిబ్-త-గైత-మిమ్మన్-అజల్‌త-ఫలా-జునాహ-అలైక-జాలిక-అద్నా-అన్-తఖర్ర-అత్-యును-హున్న-వలా-యహ్-జన్న-వ-యర్-జైన-బిమా-ఆతైత-హున్న-కుల్లు-హున్న-వల్లాహు-యత్-లము-మాఫీ-ఖులూ-బికుమ్-వ-కానల్లాహు-అలీమన్-హలీమా. 52. లా-యహిల్లులకన్-నిసాఉ-మింబత్‌దు-వలా-అన్-తబద్దల-బిహిన్న-మిన్-అజ్-వాజిన్-వలౌ-అత్-జబక-హుస్-నుహున్న-ఇల్లా-మా-మలకత్-యమీనుక-వకా-నల్లాహు-అలా-కుల్లి-షైఇర్-రఖీబా. 53. యా-అయ్యు-హల్లజీన-ఆమనూ-లాతద్-ఖులూ-బుయూతన్-నబియ్యి-ఇల్లా-అన్-యుఁజ-నలకుమ్-ఇలా-తఆమిన్-గైర-నాజిరీన-ఇనాహు-వలాకిన్-ఇజా-దుఈతుమ్-ఫద్-ఖులూ-ఫఇజా-తైఇమ్-తుమ్-ఫన్-తషిరూ-వలా-ముస్-తాని-సీన-లి-హదీసిన్-ఇన్న-జాలికుమ్-కాన-యూజీన్-నబియ్యి-ఫయస్-తహ్-ఈ-మిన్‌కుమ్-వల్లాహు-లా-యస్-తహ్-యీ-మినల్-హఖ్ఖీ-వ-ఇజా-సఅల్-తుమూహున్న-మతాఅన్-ఫస్-అలూ-హున్న-మిన్-వరాఇ-హిజాబిన్-జాలికుమ్-అత్-హరు. లి-ఖులూ-బికుమ్-వ-ఖులూ-బిహిన్న-వమా-కాన-లకుమ్-అన్-తూజూ-రసూలల్లాహి-వలా-అన్-తన్-కిహూ-అజ్-వాజహూ-మింబత్-దిహీ-అబదన్-ఇన్న-జాలి-కుమ్-కాన-ఇన్-దల్లాహి-అజీమా. 54. ఇన్-తుబ్-దూ-షై-అన్-ఔ-తుఖ్-ఫూహు-ఫ-ఇన్నల్లాహ-కాన-బికుల్లి-షైఇన్-అలీమా.

ومن يقنت ٢٢ ٤٢٦ الاحزاب ٣٣

ترجي من تشاء منهن وتؤوي إليك من تشاء ومن ابتغيت
ممن عزلت فلا جناح عليك ذلك أدنى أن تقر أعينهن
ولا يحزن ويرضين بما آتيتهن كلهن والله يعلم ما
في قلوبكم وكان الله عليما حليما ٥١ لا يحل لك النساء
من بعد ولا أن تبدل بهن من أزواج ولو أعجبك
حسنهن إلا ما ملكت يمينك وكان الله على كل شيء
رقيبا ٥٢ يا أيها الذين آمنوا لا تدخلوا بيوت النبي
إلا أن يؤذن لكم إلى طعام غير ناظرين إناه ولكن إذا
دعيتم فادخلوا فإذا طعمتم فانتشروا ولا مستأنسين
لحديث إن ذلكم كان يؤذي النبي فيستحيي منكم
والله لا يستحيي من الحق وإذا سألتموهن متاعا
فاسألوهن من وراء حجاب ذلكم أطهر لقلوبكم وقلوبهن
وما كان لكم أن تؤذوا رسول الله ولا أن تنكحوا أزواجه
من بعده أبدا إن ذلكم كان عند الله عظيما ٥٣ إن
تبدوا شيئا أو تخفوه فإن الله كان بكل شيء عليما ٥٤

منزل ٥

51. వారిలో నీవు కోరిన యామెను దూరము చేయవచ్చును. మరి నీవు ఇష్టపడినయామెను నీయొద్ద నుంచుకొన వచ్చును. మరి నీవు దూరపరచినట్టి స్త్రీలలో ఏ స్త్రీనైనను నీవు కోరినచో నీపైనేలాటి దోషము లేదు. ఇందు స్త్రీల కన్నులు చల్లపడును. మరి వారు దుఃఖపడరు. మరి నీవు ఒసంగు దానితో వారందరును సమ్మతింతురు అను ఆశయము గలదు. మరి దేవుడు మీ హృదయములలో గల దాని నెరుంగును. మరి దేవుడు సర్వము తెలిసిన వాడును. క్షమగలవాడును. 52. వీరు గాక యితర స్త్రీలు నీకు ధర్మసమ్మతములు (హలాల్) కావు. ఇతరస్త్రీల సౌందర్యము నీకు నచ్చినను ఈ భార్యలకు బదులుగ నితరులను నీవు పెండ్లి చేసి కొనగూడదు. కాని నీ బానిస స్త్రీలను చేసికొన వచ్చును. మరి దేవుడు సర్వము పై రక్షకుడుగా నున్నాడు. 53. ఓ విశ్వాసులారా! ప్రవక్తయొక్క యిండ్లలో (పిలువనిది) మీరు పోకుఁడు. కాని మీకు భోజనార్థము సెలవులభించినపుడు అన్నము సిద్ధమగువఱకు వేచి యుండకుండునట్లుగ పోవచ్చును. కాని మీరు పిలువఁబడినచో అపుడు పొండు. మరల భోజనముచేసి అయిపోయిన పిదప లేచిపొండు. మఱి మాటలలో తగులుకొని కూర్చుండి యుండకుఁడు. దీనివలన ప్రవక్తకు కష్టయుగలుగును. మఱి ఆతఁడు మీతో సిగ్గుపడును. మఱి దేవుఁడు సత్యము తెలుపుటకు సిగ్గుపడఁడు. మఱి ప్రవక్త స్త్రీలతో మీరేదైన వస్తువు నడుగవలసినపుడు తెరచాటునుండి వారితో నడుగుఁడు. ఇందు మీ మనస్సులకును వారి హృదయములకును చాల పవిత్రత గలదు. మఱి దేవుని ప్రవక్తకు కష్టముగలిగించుట మీకుఁ దగదు. మఱియు అతని తరువాత అతని భార్యలతో నెన్నటికిని మీరు పెండ్లాడుట తగదు. నిశ్చయముగా నిది దేవుని యొద్ద చాల ఘోరమైనది. 54. మీరు ఏదైనను వెలిపుచ్చినను లేదా మీమనస్సులలో దాఁచినను, సర్వము దేవునికి బాగుగఁ దెలియును.

55. లా-జునాహ-తలై-హిన్న-ఫీ-అబాఇ-హిన్న-వలా-
అబ్-నాఇ-హిన్న-వలా-ఇఖ్వాని-హిన్న-వలా-అబ్-ఇనా-
ఇఖ్వా-నిహిన్న-వలా-అబ్నాఇ-అఖవాతి-హిన్న-వలా-
నిసాఇ-హిన్న-వలా-మామలకత్-ఐమాను-హున్న-వత్-
తఖీ-నల్లాహ-ఇన్నల్లాహ-కాన-తలాకుల్లి-షైఇన్-షహీదా.
56. ఇన్నల్లాహ-వమలాఇ-కతహూ-యసల్లూన-తలన్-
నబియ్యి-యా-అయ్యు-హల్లజీన-ఆమనూ-సల్లూ-తలైహి-
వసల్లిమూ-తస్లీమా. 57. ఇన్నల్లజీన-యూజూ-నల్లాహ-
వరసూ-లహూ-లతన-హుముల్లాహు-ఫిద్-దున్యా-వల్-
ఆఖిరతి-వ-తఅద్ద-లహుమ్-తజాబమ్-ముహీనా. 58.
వల్లజీన-యూజూనల్-మూమినీన-వల్-మూమినాతి-
బిగైరి-మక్-తసబూ-ఫ-ఖ-దిహ్-తమలూ-బుహ్-తానన్-
వ-ఇస్-మమ్-ముబీనా. 59. యా-అయ్యు-హన్-
నబియ్యు-ఖుల్-లి-అజ్-వాజిక-వబనాతిక-వ-నిసాఇల్-
మూమినీన-యుద్-నీన-తలైహిన్న-మిన్-జలా-బీబి-
హిన్న-జాలిక-అద్నా-అన్-యుత్-రఫ్న-ఫలా-యూజైన-
వ-కానల్లాహు-గఫూరర్-రహీమా. 60. లఇల్-లమ్-యన్-
తహిల్-మునాఫి-ఖూన-వల్లజీన-ఫీ-ఖులూ-బిహిమ్-
మరజున్-వల్-ముర్-జిఫూన-ఫిల్-మదీనతి-ల-నుగ్-రి-
యన్నక-బిహిమ్-సుమ్మ-లా-యుజా-విరూనక-ఫీహా-ఇల్లా-
ఖలీలా. 61. మల్-ఊనీన-ఐనమా-సుఖిఫూ-ఉఖిజూ-వ-
ఖుత్తిలూ-తఖ్తీలా. 62. సున్న-తల్లాహి-ఫిల్లజీన-ఖలౌ-
మిన్-ఖబ్లు-వలన్-తజిద-లిసున్న-తిల్లాహి-తబ్-దీలా.



لَاجُنَاحَ عَلَيْهِنَّ فِيْٓ اٰبَآئِهِنَّ وَلَآ اَبْنَآئِهِنَّ وَلَآ اِخْوَانِهِنَّ
وَلَآ اَبْنَآءِ اِخْوَانِهِنَّ وَلَآ اَبْنَآءِ اَخَوٰتِهِنَّ وَلَا نِسَآئِهِنَّ وَلَا
مَا مَلَكَتْ اَيْمَانُهُنَّ ۚ وَاتَّقِيْنَ اللّٰهَ ؕ اِنَّ اللّٰهَ كَانَ عَلٰى كُلِّ
شَيْءٍ شَهِيْدًا ۝٥٥ اِنَّ اللّٰهَ وَمَلٰٓئِكَتَهٗ يُصَلُّوْنَ عَلَى النَّبِيِّ ؕ يٰٓاَيُّهَا
الَّذِيْنَ اٰمَنُوْا صَلُّوْا عَلَيْهِ وَسَلِّمُوْا تَسْلِيْمًا ۝٥٦ اِنَّ الَّذِيْنَ
يُؤْذُوْنَ اللّٰهَ وَرَسُوْلَهٗ لَعَنَهُمُ اللّٰهُ فِي الدُّنْيَا وَالْاٰخِرَةِ وَاَعَدَّ
لَهُمْ عَذَابًا مُّهِيْنًا ۝٥٧ وَالَّذِيْنَ يُؤْذُوْنَ الْمُؤْمِنِيْنَ وَالْمُؤْمِنٰتِ
بِغَيْرِ مَا اكْتَسَبُوْا فَقَدِ احْتَمَلُوْا بُهْتَانًا وَّاِثْمًا مُّبِيْنًا ۝٥٨ يٰٓاَيُّهَا
النَّبِيُّ قُلْ لِّاَزْوَاجِكَ وَبَنٰتِكَ وَنِسَآءِ الْمُؤْمِنِيْنَ يُدْنِيْنَ
عَلَيْهِنَّ مِنْ جَلَابِيْبِهِنَّ ؕ ذٰلِكَ اَدْنٰٓى اَنْ يُّعْرَفْنَ فَلَا يُؤْذَيْنَ ؕ
وَكَانَ اللّٰهُ غَفُوْرًا رَّحِيْمًا ۝٥٩ لَئِنْ لَّمْ يَنْتَهِ الْمُنٰفِقُوْنَ وَ
الَّذِيْنَ فِيْ قُلُوْبِهِمْ مَّرَضٌ وَّالْمُرْجِفُوْنَ فِي الْمَدِيْنَةِ
لَنُغْرِيَنَّكَ بِهِمْ ثُمَّ لَا يُجَاوِرُوْنَكَ فِيْهَآ اِلَّا قَلِيْلًا ۝٦٠ مَّلْعُوْنِيْنَ ۚ
اَيْنَمَا ثُقِفُوْٓا اُخِذُوْا وَقُتِّلُوْا تَقْتِيْلًا ۝٦١ سُنَّةَ اللّٰهِ فِي
الَّذِيْنَ خَلَوْا مِنْ قَبْلُ ۚ وَلَنْ تَجِدَ لِسُنَّةِ اللّٰهِ تَبْدِيْلًا ۝٦٢



55. ప్రవక్త భార్యలు తమ తండ్రుల యెదుట లేదా తమ పుత్రులయెదుట లేదా తమ సహోదరులయెదుట లేదా తమ సహోదరుల కుమారుల యెదుట లేదా తమ అక్కచెల్లెండ్ర పుత్రులయెదుట లేదా తమ స్త్రీలయెదుట లేదా తమ బానిసస్త్రీలయెదుట వచ్చినచో వారిపై నేలాటి దోషము లేదు. మఱి (ఓ ప్రవక్త భార్యలార!) మీరు దేవునికి భయపడుచు నుండుఁడు నిశ్చయముగా దేవుఁడు సర్వమునకు సాక్షియైయున్నాఁడు. 56. నిశ్చయముగా దేవుఁడును అతని దూతలును ప్రవక్తపై దయను పంపుచున్నారు. ఓ విశ్వాసులారా! మీరును అతనిపై దయను పంపుఁడు. మఱి చాల యెక్కువగా సలామ్ పంపుచుండుఁడు. 57. ఎవరు దేవునిని ఆతని ప్రవక్తను బాధించుచున్నారో వారిని దేవుఁడు ఇహమునందును పరమునందును శపించును. మఱి వారికిఁగాను అవమానపఱచునట్టి శిక్ష సిద్ధముగా నుంచియున్నాఁడు. 58. మఱెవరు నేరముచేయని ముసల్మాను పురుషులను స్త్రీలను బాధింతురో వారు అపనిందను, స్పష్టమైన పాపమును మోసినవారగుచున్నారు. 59. ఓ ప్రవక్త! నీ భార్యలతోను నీకుమార్తెలతోను ఇతర ముసల్మాను స్త్రీలతోను వారు తమ దుప్పటులను తలపైనుండి తమ ముఖములపై వ్రేలాడ విడువవలెనని పలుకుము. దీనివలన వారు గుర్తింపఁబడి బాధింపఁబడరు. మఱి దేవుఁడు క్షమించువాఁడును దయగలవాఁడును. 60. వంచకులును, మనోరోగముగలవారును మదీనాలో వదంతులు కల్పించువారును మానుకొనినచో తప్పక నీకు వారిపై నధికారము నొసంగుదుము. మరల వారు నీతో పురమునందు కొన్నాళ్ళుమాత్రము శపితులై యుండఁగలరు. 61. వారెచ్చట దొరకినను వారుపట్టువడుదురు. మఱి వధింపబడుదురు. 62. వీరికి పూర్వము గడచినవారి విషయము కూడ ఇటులే దేవుని పద్ధతి యుండెను. మఱి నీవు దేవుని పద్ధతిలో మార్పు చూడజాలవు.

63. యస్-అలు-కన్నాసు-తనిస్-సాఅతి-ఖుల్-ఇన్నమా-
ఇల్-ముహా-ఇన్-దల్లాహి-వమా-యుద్-రీక-ల-అల్లస్-
సాఅత-తకూను-ఖరీబా. 64. ఇన్నల్లాహ-లఅనల్-కాఫిరీన-
వ-అఅద్ద-లహుమ్-సఈరా.65. ఖాలిదీన-ఫీహా-అబదన్-
లా-యజిదూన-వలియ్యన్-వలా-నసీరా. 66. యౌమ-
తుఖల్లబు-వుజూ-హుహుమ్-ఫి న్నారి-యఖూలూన-
యాలైతనా-అతఅ్-నల్లాహ-వ-అతఅ్-నర్-రసూలా. 67.
వఖాలూ-రబ్బనా-ఇన్నా-అతఅ్నా-సాదతనా-వ-కుబరా-
అనా-ఫ-అజల్లూ-నస్-సబీలా. 68. రబ్బనా-ఆతి-హిమ్-
జిఅ్-ఫైని-మినల్-అజాబి-వల్-అన్-హుమ్-లఅ్-నన్-
కబీరా. 69. యా-అయ్యు-హల్లజీన-ఆమనూ-లా-
తకూనూ-కల్లజీన-అజౌ మూసా ఫ-బర్రఅ-హుల్లాహు-
మిమ్మా-ఖాలూ-వకాన-ఇన్-దల్లాహి-వజీహా. 70. యా-
అయ్యు-హల్లజీన-ఆమనుత్-తఖుల్లాహ-వ-ఖూలూ-
ఖౌలన్-సదీదా. 71. యుస్-లిహ్-లకుమ్-అఅ్-మా-
లకుమ్-వ-యగ్-ఫిర్-లకుమ్-జునూ-బకుమ్-వమన్-
యుతి-ఇల్లాహ-వ-రసూలహూ-ఫఖద్-ఫాజ-ఫౌజన్-
అజీమా. 72. ఇన్నా-అరజ్-నల్-అమానత-అలస్-
సమావాతి-వల్-అర్-జి-వల్-జిబాలి-ఫ-అబైన-అన్-
యహ్-మిల్-నహా-వ-అష్-ఫఖ్న-మిన్హా-వ-హమల-
హల్-ఇన్-సాను-ఇన్నహూ-కాన-జలూ-మన్-జహూలా.
73. లియు-అజ్-జి-బల్లా-హుల్-మునా-ఫిఖీన-
వల్మునా-ఫిఖాతి-వల్-ముష్రికీన-వల్ ముష్రికాతి-
వయతూ. బల్లాహు-అలల్-మూమినీన-వల్-మూమినాతి-
వకానల్లాహు-గఫూరర్-రహీమా.



يَسْـَٔلُكَ النَّاسُ عَنِ السَّاعَةِ ۭ قُلْ اِنَّمَا عِلْمُهَا عِنْدَ اللّٰهِ ۭ وَمَا
يُدْرِيْكَ لَعَلَّ السَّاعَةَ تَكُوْنُ قَرِيْبًا ۝۶۳ اِنَّ اللّٰهَ لَعَنَ الْكٰفِرِيْنَ
وَاَعَدَّ لَهُمْ سَعِيْرًا ۝۶۴ خٰلِدِيْنَ فِيْهَآ اَبَدًا ۚ لَا يَجِدُوْنَ وَلِيًّا وَّلَا
نَصِيْرًا ۝۶۵ يَوْمَ تُقَلَّبُ وُجُوْهُهُمْ فِي النَّارِ يَقُوْلُوْنَ يٰلَيْتَنَآ اَطَعْنَا
اللّٰهَ وَاَطَعْنَا الرَّسُوْلَا ۝۶۶ وَقَالُوْا رَبَّنَآ اِنَّآ اَطَعْنَا سَادَتَنَا وَكُبَرَاۗءَنَا
فَاَضَلُّوْنَا السَّبِيْلَا ۝۶۷ رَبَّنَآ اٰتِهِمْ ضِعْفَيْنِ مِنَ الْعَذَابِ وَالْعَنْهُمْ
لَعْنًا كَبِيْرًا ۝۶۸ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَكُوْنُوْا كَالَّذِيْنَ اٰذَوْا ع
مُوْسٰى فَبَرَّاَهُ اللّٰهُ مِمَّا قَالُوْا ۭ وَكَانَ عِنْدَ اللّٰهِ وَجِيْهًا ۝۶۹
يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ وَقُوْلُوْا قَوْلًا سَدِيْدًا ۝۷۰ يُّصْلِحْ
لَكُمْ اَعْمَالَكُمْ وَيَغْفِرْ لَكُمْ ذُنُوْبَكُمْ ۭ وَمَنْ يُّطِعِ اللّٰهَ وَرَسُوْلَهٗ
فَقَدْ فَازَ فَوْزًا عَظِيْمًا ۝۷۱ اِنَّا عَرَضْنَا الْاَمَانَةَ عَلَي السَّمٰوٰتِ
وَالْاَرْضِ وَالْجِبَالِ فَاَبَيْنَ اَنْ يَّحْمِلْنَهَا وَاَشْفَقْنَ مِنْهَا وَ
حَمَلَهَا الْاِنْسَانُ ۭ اِنَّهٗ كَانَ ظَلُوْمًا جَهُوْلًا ۝۷۲ لِّيُعَذِّبَ اللّٰهُ
الْمُنٰفِقِيْنَ وَالْمُنٰفِقٰتِ وَالْمُشْرِكِيْنَ وَالْمُشْرِكٰتِ وَيَتُوْبَ
اللّٰهُ عَلَي الْمُؤْمِنِيْنَ وَالْمُؤْمِنٰتِ ۭ وَكَانَ اللّٰهُ غَفُوْرًا رَّحِيْمًا ۝۷۳ ع

منزل ۵

63. ప్రజలు ప్రళయకాలమునుగూర్చి నిన్నుఅడుగుచున్నారు. దానివిషయము దేవునికే తెలియును అని ఓ
ప్రవక్తా! పలుకుము. దాని విషయము నీకేమి యెఱుక. ప్రళయకాలము సమీపములోనే యున్నది కాఁబోలు. 64.
నిశ్చయముగా దేవుఁడు అవిశ్వాసులను శపించియున్నాఁడు. మఱి వారి కొఱకు చాల మండు నరకాగ్నిని
సిద్ధపఱచియున్నాఁడు. 65. అందువారు శాశ్వతముగానుందురు. వారు రక్షకునిగాని సహాయునిగాని పొందఁజాలరు.
66. అగ్నిలో వారి ముఖములు పొర్లింపఁబడు దినమునందువారు "మేము దేవునికి విధేయులమైయుండిన మఱి
ప్రవక్తమాట వినియుండిన ఎంత బాగుండెడిది" అని పలుకుదురు. 67. "ఓ మా ప్రభువా! మేము మా నాయకుల
యొక్కయు మా పెద్దలయొక్కయు మాటలు వింటిమి. మఱి వారు మమ్ముసన్మార్గమునుండి తప్పించిరి. 68.ఓమా
ప్రభువా! వీరికి రెండింతలు శిక్ష నొసంగుము. మఱి వారిపై 69. ఓ విశ్వాసులార! మూసాను బాధించిన వారివలె
మీరు కాకుండుఁడు. ఆ పిదప దేవుఁడు వారు మూసా విషయము పలికిన దాని నుండి యాతనిని నిర్దుష్టిగాఁజేసెను.
మఱి అతఁడు దేవునియొద్ద చాలగౌరవముగలయాతఁడు. 70. ఓ విశ్వాసులారా! మీరు దేవునికి భయపడుఁడు.
మఱి సరియైనమాట పలుకుఁడు. 71. దేవుఁడు మీ కర్మలను అంగీకరించును. మీ పాపములను క్షమించును.
మఱెవఁడు దేవునికిని అతని ప్రవక్తకును విధేయుఁడై యుండునో యాతఁడు గొప్ప విజయమును పొందును. 72.
మేము అమానతును ఆకాశముల యెదుట భూమి యెదుట పర్వతములయెదుట నుంచితిమి. పిదప అవి దానిని
మోయుటకు సమ్మతింపలేదు. అవి దాని విషయము భయపడెను. మఱి మానవుఁడు దాని నెత్తుకొనెను. మానవుఁడు
చాల అన్యాయము చేయువాఁడుగను మూఢుఁడుగానున్నాఁడు. 73. తుదకు దేవుడు వంచకులగు పురుషులను
వంచకులగు స్త్రీలను పెక్కుదైవారాధకులగు స్త్రీపురుషులను శిక్షించును. మఱియు విశ్వాసులగు పురుషులను
స్త్రీలను అనుగ్రహించును. మఱియు దేవుఁడు క్షమించువాఁడును. దయాళువును.